# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.17.12.2024.

**మైనర్ బాలికను మాయమాటలతో మానభంగం చేసిన కేసులో నిందితునికి 10 సం. కఠినకారాగార శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం.**

ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలోని, వన్ టౌన్ పోలీసు స్టేషన్ లో నమోదైన క్రైమ్ నెం: 258/2016 u/s 366,376(2)(N) IPC & sec 6 of పోక్సో యాక్ట్ కేసులో నిందితుడైన పిల్లా మోహన్ (22 సం. ) పై నేరం ఋజువైనందున ది.17-12-2024 వ తేదీన విజయవాడ పోక్సో కోర్ట్ జడ్జ్ శ్రీమతి వి.భవాని గారు నిందితునకు 10 సం.ల కఠినకారాగార శిక్ష మరియు రూ.15,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

కొత్తపేట వాగు సెంటర్ ఏరియాలో ఫిర్యాది తన కుటుంబంతో కలిసి నివసిస్తున్నట్లు, ఫిర్యాదికి ముగ్గురు కుమార్తెలు, వారిలో మూడవ కుమార్తె (17 సం) వన్ టౌన్ మెయిన్ బజార్ లోని ఒక ఫ్యాన్సీ షాప్ నందు పనిచేస్తున్నట్లు, ఈ క్రమంలో ది 08-11-2016 తేదీన ఉదయం షాప్ కు వెళ్లి ఇంటికి రాలేదని చుట్టుపక్కల వెతకగా ఆచూకి లేదని తెలిసి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినారు. సదరు ఫిర్యాదుపై వన్ టౌన్ పోలీస్ వారు మిస్సింగ్ కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించినారు.

దర్యాప్తు అనంతరం సదరు బాలికను గుర్తించి విచారించగా, సదరు బాలికకు సుమారు నాలుగు సంవత్సరాల క్రితం పిల్లా మోహన్ అనే వ్యక్తి పరిచయం అయినట్లు ఈ క్రమంలో మోహన్ తనను ప్రేమిస్తున్నాను పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి ఖమ్మం జిల్లా మధిర తీసుకెళ్లి అక్కడ ఒక ఇంటిలో ఇద్దరూ శారీరకంగా కలిసినట్లు, సుమారు రెండు నెలలు అక్కడే ఇద్దరు కలిసి ఉన్నట్లు, ఈ క్రమంలో సదరు బాలిక అనారోగ్యం గురికావడంతో ఆసుపత్రికి వెళ్ళగా గర్భవతి అని తెలిసినట్లు చెప్పడంతో వన్ టౌన్ పోలీస్ వారు మిస్సింగ్ కేసును క్రైమ్ నెం: 258/2016 u/s 366,376(2)(N) IPC & sec 6 of పోక్సో యాక్ట్ గా మార్చి దర్యాప్తు చేయడమైనది.

దర్యాప్తు భాగంగా అప్పటి పశ్చిమ ఎ.సి.పి. శ్రీ జి.రామకృష్ణ గారికి రాబడిన సమాచారం మేరకు ది.21.01.2017 తేదిన నిందితుడైన చిట్టినగర్ ఏరియాకు చెందిన పిల్లా మోహన్ (22 సం)ను అరెస్ట్ చేసి, కోర్ట్ లో ప్రవేశపెట్టడం జరిగింది. విచారణ అనంతరం నిందితుడు పై నేరం ఋజువైనందున ది.17.12.2024వ తేదీన విజయవాడ POCSO Court జడ్జి శ్రీమతి వి. భవాని గారు నిందితునికి 10 సంవత్సరముల కఠినకారాగార శిక్ష మరియు రూ.15,000/- జరిమానా విధిస్తూ మరియు సదరు భాధిత బాలికకు జరిమానా నుండి 10,000/- మరియు నాలుగు లక్షల రూపాయలను నష్టపరిహారం వచ్చే విధంగా చూడవలసిందిగా డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ ఆధారిటీ వారిని ఆదేశిస్తు తీర్పు ఇవ్వడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి వి. కృష్ణ వేణి గారు, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ పి.జగదీశ్వరరావు గారు, అప్పటి పశ్చిమ ఎ.సి.పి. శ్రీ జి.రామకృష్ణ గారు మరియు సి. ఎం. ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 15 మంది సాక్షులను విచారించడం జరిగింది.

★★★